ఆదర్శనీయుడు అంబేడ్కర్


అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీటీసీ రాజారత్నం తదితరులు

- కొనియాడిన నాయకులు
- వాడవాడలా ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు


అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న దొడ్డి కిరణ్


సాకేతపురంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జియ్యాని శ్రీధర్, ఐఎన్‌టీయూసీ సభ్యులు


లక్ష్మీనగర్‌లో కేక్ కట్‌చేస్తున్న బెహరా భాస్కరరావు


బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీలో నివాళులు


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలిదిండి బద్రీనాథ్, సీఐ లూథర్‌బాబు తదితరులు


నినాదాలు చేస్తున్న షిప్‌యార్డ్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘ సభ్యులు

గోపాలపట్నం: డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు, పలు ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఆదర్శనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు.

- మాధవధారలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డీటీసీ రాజారత్నం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్టీవో వేణుగోపాల్, ఎంవీఐలు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 52వ వార్డు శాంతినగర్‌లోని తన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ నివాళులర్పిచారు. నాయకులు జియ్యాని విజయ్, బొడ్డేపల్లి హేమలత పాల్గొన్నారు.
- జీవీఎంసీ 92వ వార్డు లక్ష్మీనగర్ ఈ బ్లాక్‌లో అంబేడ్కర్ విగ్రహానికి జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కత్తిరించారు. కార్యక్రమంలో అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ పాల్గొన్నారు.
- 91వ వార్డు బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గణబాబు, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, కార్పొరేటర్ కుంచె జ్యోత్స్న, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ వేర్వేరు సమయాల్లో పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- ఎన్ఏడీ జంక్షన్ అంబేడ్కర్ విగ్రహానికి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఎన్ఏడీ ఏరియా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘన నివాళులర్పించారు.
- జీవీఎంసీ 57వ వార్డు సాకేతపురంలో ఎన్ఏసీఎస్ అండ్ డబ్ల్యూ ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌సీఎస్‌అండ్ డబ్ల్యూ ప్రధాన కార్యదర్శి మారయ్యను సత్కరించారు.
- జీవీఎంసీ 89వ వార్డు ఎర్ర చెరువు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- బుచ్చిరాజుపాలెం ఎస్సీ కాలనీ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి 90వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చుక్క ప్రసాదరెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- గోపాలపట్నం ప్రశాంతినగర్‌లో ఆలిండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- ఎన్ఎస్టీఎల్ మానస ఆడిటోరియంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ పి. రవీంద్రబాబు అంబేడ్కర్ జీవిత విశేషాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహిళా కల్యాణ్ మంచ్ ప్రెసిడెంట్ వై.లక్ష్మి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనాథ ఆశ్రమానికి రూ.10వేలు అందించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది శ్రావణ్ కుమార్, ఎం నాగేశ్వరరావు, అర్జున్ కుమార్, పీవీఎస్ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో..

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. 58వ వార్డు ములగాడ విలేజ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి స్థానిక నాయకుడు పెద్దాడ వెంకటరమణ ఆధ్వర్యంలో అతిథి కార్పొరేటర్ గులిగిందల లావణ్య పూల మాల వేసి బాబాసాహెబ్ సేవలను కొనియాడారు. స్థానిక పేద మహిళలకు ఆమె చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు కృష్ణ, కీర్తి, పాడుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

- 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీలో బీజేపీ ఎస్సీ సెల్ నాయకుడు కె.విజయబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు యువత అంబేడ్కర్ గురించి గీతాలాపన చేశారు.
- 60వ వార్డు ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి కార్పొరేటర్ పి.వి.సురేష్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సీ సెల్ ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- 61వ వార్డు మల్కాపురంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ కొణతాల సుధ, 62వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, మల్కాపురం సీఐ లూథర్‌బాబులు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- మల్కాపురం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అజయ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి న్యాయవాది విశ్వనాథ్‌రాజు, రచయితలు సత్యానంద్‌రావు, సుంకర చలపతిరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజ్యాంగ నిర్మాతకు నీరాజనాలు

సింథియా: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ, షిప్‌యార్డ్‌కాలనీ ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్క విగ్రహాలకు వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, సీఐ లూథర్‌బాబు, 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, 63వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ పిలక రామ్మోహనరెడ్డి, పెంట్ల బాలకృష్ణ, వరపల మహేష్, సోమాదుల సురేష్ నివాళులర్పించారు.

- 62వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లోని అంబేడ్కర్ విగ్రహానికి కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- జీవీఎంసీ 63వ పరిధిలో చింతల్లోవ, కాకరలోవ, క్రాంతినగర్ తదితర ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలిదిండి బద్రీనాథ్, సీఐ లూథర్‌బాబు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- షిప్‌యార్డ్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ లైజనింగ్ ఆఫీసర్ ఎన్. ఆశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ నెల 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించిన టేబుల్ టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటన్ వంటి పలు క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో షిప్‌యార్డ్ సెక్రటరీ బైగ్, డీజీఎం కోటేశ్వరరావు, సంఘ సభ్యులు వై.శ్రీనివాసరావు, కె.అప్పలకొండ, అనిల్‌కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


ఎన్ఎస్టీఎల్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డైరెక్టర్, అధికారులు


59వ వార్డులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకుడు విజయబాబు


61వ వార్డులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ సుధ


60వ వార్డులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సురేష్


58వ వార్డులో మహిళకు చీర అందిస్తున్న కార్పొరేటర్ లావణ్య

క్లుప్తంగా

విద్యార్థులకు పౌష్టికాహారం, మజ్జిగ పంపిణీ


విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురంలో స్థానిక నాయకుడు మజ్జి సోమేష్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే పి.గణబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రాలు పాదచారులకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం, మజ్జిగ పంపణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సర్వసుద్ధి శ్రీనుయాదవ్, సన్నీయాదవ్, నర్సింగ్‌రావు, జోజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి రథయాత్ర



శ్రీహరిపురంలో రథయాత్ర చేస్తున్న సత్యసాయి భక్తులు

మల్కాపురం: సత్యసాయి గాజువాక సమితి ఆధ్వర్యంలోభగవాన్ సత్యసాయిబాబా శాంతి రథం యాత్ర శుక్రవారం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా జరిగింది. మానవాళి అంతా శాంతి, సుఖసంతోషాలతో మెలగాలని ప్రార్థిస్తూ సత్యసాయి భక్తులు శ్రీహరిపురం నుంచి రథయాత్ర చేపట్టారు. బాబా భజనలు, కీర్తనలు ఆలపిస్తూ యారాడ పార్కు, ఆర్‌కే పురం, వెంకన్నపాలెం మీదుగా మల్కాపురం వరకు సాగారు.

నేడు ఉక్కు సంకల్ప పాదయాత్ర

పెదగంట్యాడ: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించనున్న ఉక్కు సంకల్ప మహా పాదయాత్రకు తరలిరావాలని ఐఎన్‌టీయూసీ నాయకుడు కురందాస్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. 75వ వార్డు సీతా నగరంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉదయం 6 గంటలకు నడుపూరు గాంధీ పార్కు నుంచి ఈ యాత్రకు శ్రీకారం చుట్టనున్నామని చెప్పారు. సింహాచలం దేవస్థానం వరకు యాత్ర ఉంటుందన్నారు. ఉక్కు నిర్వాసితులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ముసిరి శ్రీనివాస్, నమ్మి అప్పారావు, నమ్మి అప్పలనాయుడు పాల్గొన్నారు.

కేంద్రం దిగొచ్చే వరకు ఉద్యమం


శిబిరంలో పాల్గొన్న నాయకులు

కూర్మన్నపాలెం: కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం ఆగదని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో 792వ రోజు స్టీల్‌ప్లాంట్‌కు చెందిన పలువురు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. కార్మికులను ఉద్దేశించి పోరాట కమిటీ నాయకుడు అయోధ్యరామ్ మాట్లాడుతూ ప్లాంట్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎన్నో ఏళ్లుగా ఇక్కడ కార్మిక వర్గం ఎంతగానో శ్రమించారన్నారు. లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్నం పెడుతున్న స్టీల్‌ప్లాంట్ లాంటి పరిశ్రమను అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు.

క్యాన్సర్, క్షయ వ్యాధులపై అవగాహన ర్యాలీలు


లక్ష్మీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ర్యాలీగా బయలుదేరుతున్న ఆరోగ్య సిబ్బంది


బుచ్చిరాజుపాలెంలో ర్యాలీ చేస్తున్న కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ఆరోగ్య సిబ్బంది

గోపాలపట్నం: ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బ్లాక్ లెవల్ హెల్త్ మేళా కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మీనగర్, బుచ్చిరాజుపాలెం ప్రాంతాల డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన ర్యాలీలు చేశారు. లక్ష్మీనగర్ ఆరోగ్య కేంద్రంలో 91వ వార్డు కార్పొరేటర్ కుంచె జ్యోత్స్న మాట్లాడుతూ క్యాన్సర్, క్షయ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు బి.పూజ, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎస్ఎంలు పాల్గొన్నారు.

- 90వ వార్డు బుచ్చిరాజుపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది టీబీ వ్యాధిపై నిర్వహించిన అవగాహనా ర్యాలీలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొని ప్లకార్డులు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యురాలు సీహెచ్ దీపిక, ఆరోగ్య కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, స్థానిక నాయకుడు నరవ పైడిరాజు పాల్గొన్నారు.

సీపీఐ, సీపీఎం ప్రచారభేరి ప్రారంభం

గాజువాక : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారభేరి పాదయాత్రను ఆ పార్టీల నాయకులు శుక్రవారం ప్రారంభించారు. గాజువాక వందడుగుల రోడ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్ర మీ సేవ రోడ్డు, చినగంట్యాడ మీదుగా కణితి రోడ్ వరకు కొనసాగింది. పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలపై భారాలు మోపడంతో పాటు ప్రభుత్వరంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని దింపేందుకు ప్రజలు సిద్ధం కావాలని పార్టీల నాయకులు ఎం.రాంబాబు, కసిరెడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు.


పాదయాత్ర చేస్తున్న వామపక్ష నాయకులు

మాట తప్పని నాయకత్వానికే ప్రజా మద్దతు

డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్


మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో కరపత్రం అందిస్తున్న జియ్యాని శ్రీధర్, బీఎస్ కృష్ణ

గోపాలపట్నం: మాట తప్పని నాయకత్వమే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. 52వ వార్డులోని మర్రిపాలెం వుడాలేఅవుట్, పాతకరాసా, కొత్త కరాసా, తారకరామా ఎన్‌క్లేవ్, శాంతినగర్ ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు తమ మద్దతు, అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని తెలిపారు. ఆయనతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ కృష్ణ, వెదుళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. వార్డు ఇన్‌చార్జి గేదెల మురళీ కృష్ణ, 91వ వార్డు అధ్యక్షుడు గుణిశెట్టి శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వానికి, జగనన్న ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు.

చురుగ్గా 'జగనన్నే మా భవిష్యత్తు'


58వ వార్డు గుల్లలపాలెంలో సంక్షేమ పథకాల కరపత్రం ప్రదర్శిస్తున్న కార్పొరేటర్ లావణ్య


61వ వార్డులో స్థానికులకు కరపత్రం అందిస్తున్న కార్పొరేటర్ కొణతాల సుధ

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. 58వ వార్డు గుల్లలపాలెం, శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లో శుక్రవారం కార్పొరేటర్ గులిగిందల లావణ్య ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన, సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై సర్వే చేశారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు కృష్ణ, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు అప్పలరెడ్డి, సత్యవతి, ముకుంద, రామకృష్ణ, కాళిదాసు, నిఖిల్, కోట కృష్ణ, నాగమణి, వేవకుమారి తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయాలు సేకరించారు. వారి సమస్యలు విని రాసుకున్నారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

61వ వార్డులో..

జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం నగరాల వీధి, తెలుకుల వీధి తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ కొణతాల సుధ.. గృహసారథులు, సచివాలయం కన్వీనర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. పేదలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం గురించి వివరించి కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- గొల్ల వీధి, గాంధీజీ వీధి ప్రాంతాల్లో కన్వీనర్లు ఎస్.వి.రమణ, మంగ ఆ ప్రాంత గృహసారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ప్రభుత్వ పాలనలో ఏమైనా మార్పులు కోరుతున్నారా అన్న అంశాలపై ప్రజలు ఇచ్చిన సమాధానాలు రాసుకున్నారు. అలాగే ఇదే వార్డు వెంకన్నపాలెంలో చట్టి నూకరాజు తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి పాలనపై అభిప్రాయాలు సేకరించారు.

భద్రతకు పెద్దపీట


ఫార్మా సిటీలో నిర్వహిస్తున్న విన్యాసాలు


హోర్డింగ్‌ను ఆవిష్కరిస్తున్న సింహాద్రి జీఎం పాత్రా, సీఐఎస్ఎఫ్ కమాండర్ ప్రభాకర్

పరవాడ: ఎన్టీపీసీలో భద్రతకు పెద్దపీట వేస్తున్నట్టు సంస్థ జీఎం డీపీ పాత్రా చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమరులైన వారికి ఘాట్ వద్ద శోకశస్త్ర నిర్వహించారు. అనంతరం అమరవీరుల ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్రమత్తతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. అగ్నిమాపక శాఖ కరపత్రాలు, పుస్తకాలను ఆవిష్కరించారు. సంస్థ అధికారులు,సీఐఎస్ఎఫ్ యూనిట్ కమాండర్ వీకే ప్రభాకర్,అగ్నిమాపక అధికారి రఘువీర్ దయాల్, సిబ్బంది పాల్గొన్నారు.

- ఫార్మాసిటీలోని మస్రమ్(ఎంఎఎస్ఆర్ఎం) కేంద్రం వద్ద వివిధ అగ్నిమాపక విన్యాసాలు ప్రదర్శించారు. అనకాపల్లి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. లక్ష్మణ స్వామి వీటిని ప్రారంభించారు.

భానుడి భగభగ.. జనం విలవిల


మధ్యాహ్నం సమయంలో నిర్మానుష్యంగా గోపాలపట్నం జంక్షన్


నిర్మానుష్యంగా ఉన్న గోపాలపట్నం జిల్లా పరిషత్ పాఠశాల గ్రౌండ్

గోపాలపట్నం: భానుడు సెగలు కక్కుతున్నాడు. ఆ దెబ్బకు జనం రోడ్ల మీదకు రావడానికి భయపడుతున్నారు. దీంతో ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతాలు సైతం నిర్మానుష్యంగా మారాయి. శుక్రవారం ఉదయం నుంచే ఎండ మండడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గోపాలపట్నం, ఎన్ఏడీ ప్రాంతాల్లోని రోడ్లు, మైదానాలు ఖాళీగా కనిపించాయి. తప్పని సరి పరిస్థితుల్లో బయటకు వచ్చే వారు తప్పా ఇంకెవరూ కనిపించడం లేదు. ఇక్కడి జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిత్యం ఆటలాడేవారు ఉదయం 10 గంటలు దాటిన తర్వాత కనిపించడం లేదు. సాయంత్రం 5 గంటల తర్వాత యువకులతో మైదానం కళకళలాడుతోంది. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి కనిపిస్తోందని స్థానికులు వాపోతున్నారు. నిరంతరం విద్యుత్ ఉండడం వల్ల కొంత మేలుగా ఉందని చెబుతున్నారు.


సాయంత్రం వేళ ఆటగాళ్లతో సందడిగా మారిన పాఠశాల మైదానం